## ఎన్నికలు పూర్తయ్యే వరకు 'ప్రజావాణి' రద్దు

ఖమ్మం వ్యవసాయం, మార్చి 17: లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని కలెక్టర్ వీపీ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు, సిబ్బంది అంతా ఎన్నికల ఏర్పాట్లు-నిర్వహణలో నిమగ్నమైనందున తాత్కాలికంగా రద్దు చేసినట్లు వివరించారు. దీనిని ప్రజలు గమనించాలని కోరారు.

## మువ్వాకు కార్పొరేషన్ చైర్మన్ పదవి పట్ల హర్షం

కేక్ కట్‌చేసి ఒకరినొకరు తినిపించుకుంటున్న అభిమానులు

సత్తుపల్లి టౌన్, మార్చి 17: డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబుకు తెలంగాణ రాష్ట్ర విద్య సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించడం పట్ల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని సుభాశ్ చంద్రబోస్ రింగ్‌సెంటర్ వద్ద పటాకులు కాల్చి, కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు వేణు, బోసు, ఈడుపుగంటి రామకృష్ణ, నాగళ్ల ప్రసాద్, తోట గణేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

వేంసూరు, మార్చి 17: మండలంలోని చౌడవరం గ్రామంలో సీతారాముడి ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడసర్లపాడులో పోలీసు కవాతు

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

వేంసూరు, మార్చి 17: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేసేందుకు మేమున్నామంటూ ఎస్సై వీరప్రసాద్ ఆధ్వర్యంలో సీఐఎస్ఎఫ్ జవాన్లు కవాతు నిర్వహించారు. ఆదివారం అడసర్లపాడు గ్రామంలో రెండు కాలనీలు, గ్రామంలో కవాతు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ సీపీ సునీల్‌దత్ ఆదేశాల మేరకు ప్రజల్లో మనోధైర్యాన్ని కల్పించేందుకు పోలీసులు, సీఐఎస్ఎఫ్ జవాన్లతో కవాతు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ యాలాద్రి, సీఐఎస్ఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టులను సందర్శించిన ఆర్డీవో

ఎర్రుపాలెం, మార్చి 17: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా తెలంగాణ- ఆంధ్రా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను ఆదివారం ఆర్డీవో గణేశ్, తహసీల్దార్ ఉషాశారద, ఎస్సై వెంకటేశ్ సందర్శించారు. వారు మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో వాహన తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలని, వాహనాల్లో నగదు, మందు తరలించినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
HOUSE FOR SALE
★పాత పాల్వంచ మెయిన్ రోడ్డుకు దగ్గరలో 480 చ॥గ॥లలో డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు, స్థలం, తూర్పు ఫేసింగ్, రిజిస్ట్రేషన్ కలిగినది అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్ర॥ 9849419886
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచింపడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

కొణిజర్ల, మార్చి 17: మండల పరిధిలోని తీగలబంజర గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని భద్రాచలం టీం గెలుచుకోగా దాత జేవీడీ చైర్మన్ డాక్టర్ కుంచపు రాంబాబు చేతుల మీదుగా రూ.20,016 అందజేశారు. రెండో బహుమతి తీగలబంజర ఫ్రెండ్స్ యూత్ టీం గెలుచుకోగా దాత కొల్లిపాక సాయి రూ.12,016 అందజేశారు. తృతీయ బహుమతిని ఖమ్మం టీం గెలుచుకోగా దాత నీరు బోర్‌వెల్ ఎస్.డీ.జమాల్ రూ.8016 అందజేశారు. కార్యక్రమంలో సైదులు, మీటునాయక్, బానోత్ శ్రీను, నునావత్ భద్రు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

## తెలంగాణ- ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో
# చెక్‌పోస్టు ఏర్పాటు

బోనకల్లు, మార్చి 17: పార్లమెంటరీ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలంగాణ- ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన బోనకల్లులో ప్రత్యేక బోర్డర్ చెక్‌పోస్టును ఆదివారం ఏర్పాటు చేశారు. చెక్‌పోస్టును జిల్లా అదనపు కలెక్టర్ జీ మధుసూదన్ పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల నియమావళిని ప్రతిఒక్కరూ బాధ్యతగా పాటించాలన్నారు. అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు తరలించడం నిషేధమన్నారు. రూ.50 వేలు నగదు మించి ఎవరైనా తీసుకెళ్తే ఈ తనిఖీల్లో పట్టుబడినట్లైతే వాటికి సరైన ఆధారాలు చూపించాలన్నారు. లేనిపక్షంలో ఆ నగదును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఆర్డీవో గణేశ్, తహసీల్దార్ పున్నంచందర్, ఎస్సై మధుబాబు, ఆర్ఐ లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బోనకల్లు: రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో వాహనాలు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌రావు

ఎర్రుపాలెం: వాహనాలను తనిఖీ చేస్తున్న ఆర్డీవో, పోలీసు సిబ్బంది

## ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలుచేయాలి

సత్తుపల్లి, మార్చి 17: ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని, మున్సిపాలిటీల్లో పకడ్బందీగా ఎన్నికల కోడ్‌ను అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన పట్టణంలో పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ రవిబాబుతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో, పట్టణంలోని రాజకీయ నాయకుల ప్లెక్సీలు, ఫొటోలను తొలగించాలని సూచించారు.

మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

## వైరాలో వైద్యశిబిరం విజయవంతం

వైరాటౌన్, మార్చి 17: పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ప్రతి నెల మూడో ఆదివారం జరిగే బోడేపూడి కళానిలయం వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, డాక్టర్ జట్ల రంగారావు మాట్లాడుతూ.. వేసవిలో తీవ్రంగా వేడి గాలులు ఉండే అవకాశం ఉంటుందని హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, సుంకర సుధాకర్, బొంతు సమత, మాదినేని రజిని, మాడపాటి సుజాత, గుడిమెట్ల మోహన్ రావు, మల్లెంపాటి ప్రసాద్, పాసంగులపాటి చలపతిరావు, పుప్పాల నాగరాజు, అనుమోలు రామారావు, కంభంపాటి సత్యనారాయణ, పూనాటి సూరయ్య, మాదినేని ఉదయ్, మందడపు నాగేశ్వరరావు, నిఖిల్ పాల్గొన్నారు.

వైద్యశిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

## కోడ్ కూసింది... ముసుగు పడింది

చుంచుపల్లి, మార్చి 17: పార్లమెంట్ ఎన్నికల కోడ్ కూయడంతోనే.. చంపచుపల్లి, రుద్రంపూర్ పంచాయతీల్లోని రాజకీయ నేతల విగ్రహాలకు సిబ్బంది ఆదివారం ముసుగులు వేశారు. పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించారు. జెండా దిమ్మెలకు పట్టాలు కప్పారు.

భద్రాచలం, మార్చి 17: భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, రోడ్డు వైపు ఉన్న ఫ్లెక్సీలను పంచాయతీ సిబ్బంది ఆదివారం తొలగించారు.

అశ్వారావుపేట టౌన్, మార్చి 17 : పార్లమెంట్ ఎన్నికల నగరా మోగడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్‌లో భాగంగా ఇప్పటికే పార్టీల ఫ్లెక్సీలు, వాల్‌రైటింగ్స్‌ను తొలగించిన అధికారులు ఆదివారం ఆయా పార్టీల నాయకుల విగ్రహాలకు సైతం ముసుగు కప్పారు. పంచాయతీ సిబ్బంది మండలంలోని అన్ని పంచాయతీల్లో ఫ్లెక్సీలను తొలగించి, విగ్రహాలకు క్లాత్‌తో ముసుగు కప్పారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలు పాటించాలని ఎన్నికల అధికారులు సూచించారు.

విగ్రహాలకు ముసుగు వేస్తున్న సిబ్బంది

విగ్రహాలకు ముసుగు తొడుగుతున్న సిబ్బంది

## విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ పూజలు

అశ్వారావుపేట రూరల్, మార్చి 17: మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో సీతాసమేత రామచంద్రస్వామి పరివార దేవతా సమేత శిఖర, ధ్వజ, యంత్ర ముత్యాలమ్మ అమ్మవారి సహిత బొడ్డురాయి(నాభిశిల) విగ్రహప్రతిష్ఠా మహోత్సవ పూజలు సోమవారం ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా సోమ, మంగళవారాలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ నెల 20వ తేదీన విగ్రహప్రతిష్ఠ, ధ్వజస్తంభం, బొడ్డురాయి(నాభిశిల) ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించన్నునామని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని నిర్వహకులు కోరారు.

వినాయకపురంలోని శ్రీసీతారామాలయం

## వనదుర్గాంబిక, ముత్యాలమ్మ ఆలయాల్లో..

అశ్వారావుపేట రూరల్, మార్చి 17: మండల పరిధిలోని వేదాంతపురం, గోగులపూడి, వినాయకపురం గ్రామాల్లోని వనదుర్గాంబిక, గుబ్బలమంగమ్మ, చిలకలగండి ముత్యాలమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామునే భక్తులు ఆలయాలకు చేరుకుని భక్తిశ్రద్ధలతో మొక్కుబడులు తీర్చుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. దైవదర్శనానికి అశ్వారావుపేట మండలంతో పాటు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

వనదుర్గాంబిక ఆలయంలో భక్తుల పూజలు

## ఎల్ఎస్‌సీఎస్ జిల్లా ఉద్యోగుల కమిటీ ఎన్నిక

బూర్గంపహాడ్, మార్చి 17: బూర్గంపహాడ్ సంఘ కార్యాలయంలో ఆదివారం డిస్ట్రిక్ట్ పీఏసీఎస్/ఎల్ఎస్‌సీఎస్ ఉద్యోగులు సమావేశమయ్యారు. అనంతరం ఆ సంఘం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా లంకా నర్సింహారావు, ఉపాధ్యక్షుడిగా పొన్నోజు ప్రేమాచారి, ప్రధాన కార్యదర్శిగా సున్నం వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారుడిగా సయ్యద్ జిలానీ, కోశాధికారిగా నడికట్టు వెంకటరమణారెడ్డి, కార్యదర్శిగా కొమ్మూరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా తడికమళ్ల జ్ఞానదాస్‌తోపాటు కార్యవర్గసభ్యులుగా 12 మందిని ఎన్నుకున్నారు.

## టీజీవోస్ ఆధ్వర్యంలో రేపు మహిళా దినోత్సవం

కొత్తగూడెం టౌన్, మార్చి 17: టీజీవోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19న మహిళా దినోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య, కార్యదర్శి విజయ్‌కుమార్ తెలిపారు. వారు ఆదివారం సమావేశంలో మాట్లాడుతూ.. ముఖ్య అతిథిగా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల పాల్గొంటారని చెప్పారు.

## ఆక్సిజన్ మిషన్ అందజేత

పాల్వంచ, మార్చి 17: రోడ్డుపై చిన్న టీ స్టాల్ నడుపుకుంటున్న ఓ నిరుపేదకు ఊపిరితిత్తులు దెబ్బతిన్నాయి. అతడు స్వతహాగా ఆక్సిజన్ తీసుకోలేకపోతున్నాడు. ఆక్సిజన్ మిషన్ తప్పనిసరైంది. కొత్తగూడెం ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నాడు. అక్కడి వైద్యుల సూచనతో చలువాది ట్రస్ట్, ఆర్యవైశ్య మహాసభ బాధ్యులు కలిసి ఆక్సిజన్ మిషన్‌ను ఆ బాధితుడికి ఆదివారం అందించారు. సంక రామారావు, తాటికొండ సురేష్, మసాలా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఏకలవ్య మ్యూజిక్ టీచర్‌కు పురస్కారం

గుండాల, మార్చి 17: హనుమకొండకు చెందిన విస్‌డం చారిటబుల్ ట్రస్ట్ అనే స్వచ్ఛంద సంస్థ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న మహిళలను పురస్కారాలు అందజేసేందుకు ఎంపిక చేసింది. దీనిలో భాగంగా మామకనున్న ఏకలవ్య మోడల్ స్కూల్ మ్యూజిక్ టీచర్ కొమరం సాంజిత ఎంపికయ్యారు. సాంజితకు ఉపాధ్యాయులు, మండలవాసులు, ప్రముఖులు అభినందించారు.

## లైఫ్ సర్టిఫికెట్ సమర్పణకు 31 వరకు గడువు

భద్రాచలం, మార్చి 17: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఈ నెల 31వ తేదిలోగా తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించేందుకు గడువు ఉందని ఆల్ పెన్షనర్స్‌అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా 307 మంది పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించలేదని పేర్కొన్నారు. వీరి జాబితాను అసోసియేషన్ కార్యాలయంలో ఉంచినట్లు తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్‌ను 'టీ యాప్ ఫోలియో'/'జీవన్ ప్రమాణ్' ద్వారాగానీ సమర్పించవచ్చని పేర్కొన్నారు.

## వెంకయ్య కుటుంబానికి పరామర్శ

బూర్గంపహాడ్, మార్చి 17: నకిరిపేటకు చెందిన దాసరి మల్సూరు తండ్రి వెంకయ్య శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. సమాచారం అందుకున్న జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఆదివారం మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట నాయకులు బోళ్ల వీరన్న, బోళ్ల వెంకన్న, దాసరి శ్రీను, బుర్రా సాయి తదితరులు ఉన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్
### ఇద్దరు దళ కమాండర్లు మృతి..!

కొత్తగూడెం క్రైం, మార్చి 17: ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య ఆదివారం జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు దళ కమాండర్లు మృతి చెందినట్లు తెలిసింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతాదళాలు గాలింపు చేపట్టాయి. హెగ్గుట అటవీ ప్రాంతంలో సుమారు 25మంది సాయిధ మావోయిస్టులు తారసపడి, జవాన్లపై కాల్పులు జరిపారు. జవాన్లు ఎదురు కాల్పులకు దిగారు. ఈ కాల్పులు సుమారు 30 నిమిషాలపాటు సాగాయి. మావోయిస్టులు పారిపోయిన తర్వాత ఆ ప్రాంతాన్ని జవాన్లు స్వాధీనపర్చుకుని విస్తృతంగా గాలించారు. ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను, వారికి చెందిన ఆయుధ-వస్తు సామగ్రిని స్వాధీనపర్చుకున్నారు. మృతులను ఇంద్రావతి ఏరియా దళ కమాండర్ మల్లేష్, మాడ్ డివిజన్ కమిటీ కంపెనీ కమాండర్ అరుణ్ అలియాస్ రూపేష్‌గా పోలీసులు భావిస్తున్నారు. కాంకేర్ జిల్లాలో శనివారం జరిగిన ఎదురు కాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టును దళ కమాండర్ మన్‌కేర్‌గా గుర్తించినట్లు అక్కడి పోలీసులు తెలిపారు.

## శ్రీరామనవమి ఏర్పాట్లపై నేడు సమీక్ష

కొత్తగూడెం టౌన్, మార్చి 17: వచ్చే నెల 17న భద్రాచలంలో జరిగే శ్రీరామనవమి, పట్టాభిషేకం ఏర్పాట్లపై సోమవారం మధ్యాహ్నం ఐడీవోసీ సమావేశ మందిరంలో సమీక్షాసమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రియాంక ఆల ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రావాలని ఆదేశించారు.

## నేడు 'ప్రజావాణి'

కొత్తగూడెం టౌన్, మార్చి 17: ఐడీవోసీ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు దరఖాస్తులు/వినతులను లిఖితపూర్వకంగా స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

## యువత ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

చండ్రుగొండ, మార్చి 17 : యువత చదువులో ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గిరిజన సంఘం జిల్లా నాయకుడు, బీఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. ఆదివారం పోకలగూడెం గ్రామానికి చెందిన యువకుడు ధరావత్ గణేశ్‌ను సన్మానించారు. పేద కుటుంబానికి చెందిన గణేశ్ కోచింగ్ సెంటర్లకు వెళ్లకుండానే కోలిండియాలో అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగం సంపాదించడం ఆదర్శనీయమన్నాడు. ఆదివాసీ నాయకుడు కొడెం నాగేశ్వరరావు, యువజన నాయకుడు గుగులోత్ గోపాల్‌నాయక్, గుగులోత్ మురళీకృష్ణ, ధరావత్ శ్రీను పాల్గొన్నారు.

## రేషన్ డీలర్స్ సంఘ జిల్లా అధ్యక్షుడిగా శేఖర్‌రావు

టేకులపల్లి, మార్చి 17: తెలంగాణ రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మండలానికి చెందిన ఊకే శేఖర్‌రావును మూడో సారీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమావేశం బూర్గంపాడు మండలం మోరంపల్లిలో ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా మూడో సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకటనారాయణ, ములుగు జిల్లా అధ్యక్షుడు జె.రవి, ప్రధాన కార్యదర్శి సంధ్యరెడ్డి పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

అశ్వాపురం, మార్చి 17: అశ్వాపురానికి చెందిన గురజాల శ్రీను మూడు నెలల క్రితం తన మొబైల్ పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు బాధితుడి మొబైల్ వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేశారు. ఈ సాంకేతికత ద్వారా పోలీసులు మొబైల్‌ను రికవరీ చేసి ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో సీఐ అశోక్‌రెడ్డి చేతుల మీదుగా బాధితుడికి అందించారు.

## అనీమియా బాధితురాలికి రక్తదానం

రామవరం, మార్చి 17: సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అనీమియా బాధితురాలు మల్లమ్మకు ఆదివారం సింగరేణి కొత్తగూడెం ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ శ్రీకాంత్ రక్తదానం చేశారు. విశ్వమాత మదర్ థెరిస్సా బ్లడ్ డోనర్స్ క్లబ్‌లో ఈయన సభ్యుడిగా ఉన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సిన వారు తమ క్లబ్ అధ్యక్షుడు గూడెల్లి ముఖేష్‌ను 75592 85431 నంబర్‌లో సంప్రదించవచ్చని శ్రీకాంత్ సూచించారు.

## కరాటేతో ఆత్మ రక్షణ

దుమ్ముగూడెం, మార్చి 17: కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మ రక్షణ ఉంటుందని ఎస్సై కేశవ్ చెప్పారు. ములకపాడు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆదివారం కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూడు నెలలపాటు కరాటే శిక్షణ పొందిన కేజీబీవీ విద్యార్థునులు ప్రదర్శించిన సాహస విన్యాసాలను తిలకించారు. శిక్షణ ఇచ్చిన బన్ని మాస్టర్‌ను అభినందించారు. జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, కరాటే కోచ్‌లు శేఖర్ మాస్టర్, శ్రీధర్ మాస్టర్, పీఈటీ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జూదరుల అరెస్టు

పెనుబల్లి, మార్చి 17: మండలంలోని కర్రాలపాడు గ్రామ శివారులో కోడిపందేలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఆదివారం ఎస్సై వెంకటేశ్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. దాడిలో 11 మందిని అదుపులోకి తీసుకుని, రూ.3900 నగదు, రెండు కోడికత్తులు, 7 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## యువకుడి ఆత్మహత్య

సత్తుపల్లి రూరల్, మార్చి 17: పరీక్షలో ఫెయిల్ అయ్యానని మనస్థాపంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం సత్తుపల్లిలో చోటుచేసుకున్నది. పట్టణంలోని ఎన్టీఆర్‌కాలనీకి చెందిన ఎండీ సమీర్(22) డిగ్రీ పరీక్షలో ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురై శనివారం ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి

వైరాటౌన్, మార్చి 17: విద్యుదాఘాతంతో గేదె మృతిచెందిన ఘటన ఆదివారం వైరాలోని పామాయిల్ తోట సమీపంలో చోటు చేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వైరాకు చెందిన బొగ్గుల శ్రీనివాసరెడ్డికి ఐదు పాడి గేదెలు ఉన్నాయి. ఆదివారం ఉదయం గేదెలను పొలానికి తీసుకెళ్లి మేపుతుండగా విద్యుత్ స్థంభానికి ఉన్న వైర్ తగిలి విద్యాదాఘాతంతో గేదె మృతిచెందింది. గేదె విలువ రూ.1.20 లక్షలు ఉంటుందని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఘటనా స్థలాన్ని విద్యుత్ అధికారులు, పోలీసులు సందర్శించి కేసు నమోదు చేశారు.

## వెంకటేశ్వరరావు మృతికి నివాళి

వైరాటౌన్, మార్చి 17: వైరా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దొడ్డా వెంకటేశ్వరరావు ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్, పట్టణ ప్రముఖులు వెంకటేశ్వరరావు మృతికి నివాళి అర్పించారు. ఆయనకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

## వసంతరావుకు నివాళి

పెనుబల్లి, మార్చి 17: మండలంలోని కొత్తలంకపల్లి గ్రామానికి చెందిన స్వర్ణ రెస్టారెంట్ నర్రా లక్ష్మణ్‌రావు తండ్రి నర్రా వసంతరావు ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు మట్టా దయానంద్, నాయకులు, కార్యకర్తలు వసంతరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మహాలక్ష్మి ఆలయంలో మహా అన్నదానం

అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

వైరాటౌన్, మార్చి 17: వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి 21వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మహా అన్నదానం, ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ బత్తుల గీత శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, బండారి తిరుపతిరావు, వల్ల కొండలు, నంబూరి రామారావు, ఓట్స్ నారాయణ, నాగరాజు, కుమార్‌బాబు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు స్నాక్స్

పెనుబల్లి, మార్చి 17: మండలంలోని వీఎం బంజర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు మిట్టపల్లి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు మిట్టపల్లి పురుషోత్తం, మనువరాలు, అల్లుడు శీధరాల సీత, సుబ్బారావు ఆదివారం స్నాక్స్, బిస్కెట్లను అందజేశారు. పాఠశాల ఇన్‌చార్జి వీ